జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :153 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 15 శనివారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

**ఇస్లామాబాద్:** సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్షమంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్,మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా

ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ' తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి 'అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. ' ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పట్టించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం.

**పాక్ హక్కులకు భంగం కలిగేలా ఒప్పందం ట్రంప్, మోడీ ప్రకటనపై పాక్**



## దేశం, ప్రజలు బాగుండాలని వేడుకున్నా..



అమరావతి- చెన్నై (ప్యారిస్): దేశం, ప్రజలు బాగుండాలని పళని మురుగన్‌ను వేడుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా శుక్రవారం మదురై మీనాక్షి అమ్మవారు, సోమసుందరేశ్వరుడిని దర్శించుకున్నారు. అమ్మవారికి సారె, చీర, పుష్ప ఫలాలను సమర్పించారు. ఆలయంలోని శిల్పకళను, దాని ప్రాశస్త్యం, విశిష్టతలను ఆలయ పండితులు పవన్‌కు వివరించారు. అక్కడికి వచ్చిన పలువురు భక్తులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. సమీపంలోని తిరుప్పరకుంద్రంలో ఉన్న శ్రీమురుగన్‌స్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. ఆలయం లోపలున్న వేద పాఠశాలను సందర్శించారు. అనంతరం పళని మురుగన్ ఆలయానికి వచ్చారు. రోప్‌కార్ ద్వారా కొండపై ఆలయానికి చేరుకున్న ఆయనకు నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత పవన్ కల్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ.. పళని నుంచి తిరుపతికి నిత్యం బస్సు నడిచేదని, కరోనా కారణంగా ఆగిపోయినట్లు ఇప్పుడే తెలిసిందని అన్నారు. ప్రభుత్వం, ఏపీ రోడ్డు రవాణా సంస్థ అధికారులతో మాట్లాడి మళ్లీ బస్సు సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పళనిలోనే తిరుమల దర్శనం, సేవలకు టికెట్ల బుకింగ్ చేసేలా సమాచార కేంద్రాన్ని ప్రారంభించేందుకు చొరవ చూపుతానని హామీనిచ్చారు. 'ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడూ అక్కడి ప్రజలు తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. దీన్ని ఇప్పటికే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లా' అని ఆయన తెలిపారు. ఆయనతో పాటు కుమారుడు అకీరా నందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద సాయి పాల్గొన్నారు.

## ఏపీఎండీసీలో పెద్దిరెడ్డి ఇష్టారాజ్యం



అమరావతి: గత ప్రభుత్వంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడైన రాజంపేటఎంపీ మిథున్‌రెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సిఫార్సు ఉంటే చాలు.. ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థలో ఉద్యోగం వచ్చేసినట్లే. ఇంటర్మీడియట్ చదివినవారికీ అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగమిప్పించారంటే.. ఆ దందా ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ కార్యకర్తలకు, సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసేవారికి, పెద్దిరెడ్డి ఆఫీసులో పనిచేసేవారికి కూడా ఏపీఎండీసీయే కొలువుల కామధేనువుగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఏపీఎండీసీలో కాంట్రాక్ట్ విధానంలో 270 మంది, పొరుగుసేవల కింద 100 మందిని తీసుకున్నారు. మొత్తం 370 మందిలో కేవలం 13 మంది మాత్రమే నోటిఫికేషన్ ద్వారా కాంట్రాక్ట్ విధానంలో ఎంపికైనవారు కావడం గమనార్హం.

**పెద్దిరెడ్డి చెబితే ఉద్యోగమే..**

గత సర్కారులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి.. గనులశాఖను, ఏపీఎండీసీని శాసించారు. వీరు చెప్పినవారందరికీ ఏపీఎండీసీలో ఉద్యోగాలిచ్చారు.

రామచంద్రారెడ్డి సిఫార్సులతో ఏకంగా 95 మందికి, ఎంపీ మిథున్‌రెడ్డి సిఫార్సుతో 45 మంది, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పారని 60 మందికి కొలువులిచ్చారు.

రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా ఉన్న కొరముట్ల శ్రీనివాసులు సిఫార్సుతో 25 మందికి ఉద్యోగాలిచ్చారు.

గత సీఎం కార్యదర్శులు, ఓఎస్‌డీ, తదితరుల సిఫార్సులతో 25 మందిని తీసుకున్నారు.

అదానీ సంస్థ పీఆర్వోగా ఉంటూ, గత సీఎంవోలో తిష్ట వేసుకొని ఉండే పి.అంజిరెడ్డి సిఫార్సుతో ఇద్దరికి ఉద్యోగాలివ్వడం దీనికి పరాకాష్ఠ.

**విధులకు రాకున్నా జీతాలు**

మధ్యప్రదేశ్‌లోని సులియారీ బొగ్గు ప్రాజెక్ట్ మినహా గత ప్రభుత్వంలో ఏపీఎండీసీ కొత్తగా చేపట్టిన ప్రాజెక్టుల్లేవు. సులియారీలో ఉత్తరాదికి చెందినవారిని నియమించుకున్నారు. అయినా సరే ఇక్కడి ఏపీఎండీసీకి అవసరమంటూ ఏకంగా 370 మంది ఉద్యోగులను నియమించుకొని అయిదేళ్లూ పోషించారు.

వీరిలో 70 మంది వరకు చీమకుర్తి గ్రానైట్ ప్రాజెక్టులో, మిగిలిన 300 మంది ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నట్లు చూపారు.

చిత్తూరు జిల్లా వైకాపా అప్పటి యువజన విభాగం అధ్యక్షుడైన పి.హేమంత్‌కుమార్‌రెడ్డిని ఏపీఎండీసీ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు చూపించి నెలకు రూ.70 వేలు జీతం ఇచ్చేవారు.

ఎన్నికల సమయంలో హేమంత్‌రెడ్డి నేరుగా వైకాపా అభ్యర్థులతో కలిసి ప్రచారం చేస్తుండటం, యారా ప్రశాంత్ సోషల్ మీడియా పోస్టులపై 'ఈనాడు'లో కథనం రావడంతో.. ఆ ఇద్దరినీ తప్పనిసరి పరిస్థితిలో తొలగించారు.

తిరుపతిలోని పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిల కార్యాలయంలో పనిచేసే బీఆర్ తేజేష్‌రెడ్డిని ఏపీఎండీసీలో మేనేజర్ కేడర్ ఉద్యోగిగా చూపించి రూ.70 వేలు జీతమిచ్చేవారు.

నేతల సిఫార్సులతో తీసుకున్న ఉద్యోగులకు నెలకు దాదాపు రూ.కోటిన్నర చొప్పున ఏటా రూ.18 కోట్ల మేర ఏపీఎండీసీ నిధులు వృథా అయ్యాయి. అయిదేళ్లలో రూ.90 కోట్లు వీరికి ధారపోశారు.

సోషల్ మీడియాలో వైకాపా కోసం ప్రచారం చేస్తున్న యారా సాయిప్రశాంత్‌కి ఏపీఎండీసీలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం ఇచ్చారు. ఇంటర్ వరకే చదువుకున్న అతడికి రూ.70 వేలు జీతమివ్వడం దోపిడీ ఏ స్థాయిలో సాగిందో చెబుతోంది.

## రాజకీయ ముసుగులో నేరస్థుల రాక


**ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం**

**పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**అమరావతి:** నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు.



ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.




## వంశీ ఫోన్‌లో కీలక ఆధారాలు?

అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను అపహరించి దాడి చేసిన కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా వైకాపా నేత వల్లభనేని వంశీ ఫోన్‌పై పోలీసులు దృష్టి సారించారు. దీనిని స్వాధీనం చేసుకుంటే కేసుకు సంబంధించి కీలకమైన ఆధారాలు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో అరెస్టు చేసే సమయంలో ఆయన సెల్‌ఫోన్ దొరకలేదు. వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌ను గురువారం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీనిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. తాజాగా.. వంశీ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. ఫోన్ తమ చేతికి వస్తే గుట్టు వీడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చిన తర్వాత హైదరాబాద్, విజయవాడలోని వంశీ ఇళ్లల్లో సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. పోలీసుల దృష్టి నుంచి తప్పించుకునేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సప్‌లో మాట్లాడుతుంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఫోన్‌కు సంబంధించి ఐపీడీఆర్ వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. ఆయన ఎవరెవరితో టచ్‌లో ఉన్నారన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అనుకున్న సమయం కంటే ముందే తరలింపు...ఎత్తులు వేయడంలో ఆరితేరిన వల్లభనేని వంశీ.. పోలీసు అదుపులో ఉన్న సమయంలోనూ ఇలాగే వ్యవహరించినట్లు తెలిసింది. హైదరాబాద్‌లో అరెస్టు అనంతరం ఆయనను విజయవాడ తీసుకువచ్చిన తర్వాత వంశీ అల్పాహారం కానీ భోజనం కానీ చేయలేదని తెలిసింది.



# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**హైదరాబాద్:** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి



ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన

వివరాలను

ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

## టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

**ముంబై:** టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార'ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

## బిజెపిలో ఇమడలేక పోతున్నా

**హైదరాబాద్:** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు.

'2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు' అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభ వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ: రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**సంగారెడ్డి:** తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు.

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం

లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజీపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు

వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్:జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనం తరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

## సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా



నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకం

# చేసిన తప్పులకు శిక్ష అనుభవిచాల్సిందే

**అమరావతి:** చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్ట్‌పై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తూన్న భవనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భవనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కోక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పొందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్దాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్‌ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వయిరీ

జరుగుతుందని స్పష్టం

చేశారు. బ్జడెట్‌కు సంబంధించి

కేటాయింపు లపై ఆర్థిక శాఖకు నివేదికను ఇచ్చామని, పోలిస్ శాఖలో వివిధ కేటాయింపు లపై ఆర్థిక మంత్రితో చర్చ జరిగిందని, ఇలాంటి మీటింగ్ లు గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం



# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**రాయచోటి, ఫిబ్రవరి 13 : (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి పరీక్షలను నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో డిఆర్ఓ అధ్యక్షతన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మార్చి 17 నుండి 31వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లాలోని 121 పరీక్ష కేంద్రాలలో మొత్తం 22,355 మంది విద్యార్థులు ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 22,050 మంది, ఒక్కసారి ఫెయిల్ అయిన విద్యార్థులు 305 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే మార్చి 17 నుండి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఓపెన్ స్కూల్ విద్యార్థులు 834 మందికి కూడా 19 కేంద్రాలలో పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, టాయిలెట్స్, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు వెంటిలేషన్ అన్నీ సక్రమంగా ఉండేలా ముందస్తుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖ, మెడికల్, విద్యుత్, పోస్టల్ శాఖలు వారికి సంబంధించిన విధులను బాధ్యతగా నిర్వర్తించి పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈనెల 15 లోగా రూట్ ఆఫీసర్లను, జాయింట్ కస్టోడియన్లను నియమించాలని అలాగే 26వ తేదీలోగా ఇన్విజిలేటర్ల నియామకాలు పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద తగిన బందోబస్తు, 144 సెక్షన్ నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలను "నో ఫోన్ జోన్" గా ప్రకటించడం జరిగిందని, పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో కూడా డిజిటల్ ఇన్స్ట్రుమెంట్స్ మొబైల్ ఫోన్స్ అనుమతించబడవని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి స్లిప్పులు గాని, ఏ ఇతర వస్తువులు గాని తీసుకొని రాకూడదని, కాపీయింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. టాస్క్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. పరీక్షల రోజులలో అవసరమైన చోట విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ వారిని, విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షల చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు అందజేసే సీల్డ్ పరీక్ష జవాబు పత్రాలను స్వీకరించాలని పోస్ట్ మాస్టర్లను, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి... అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఇఓ సుబ్రమణ్యం, డిప్యూటి డిఇఓ శివప్రకాశ్ రెడ్డి, విద్యుత్తు శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, వైద్య, ఖజానా, పోలీస్, రెవెన్యూ, ఆర్టీసీ, రవాణా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక విద్యను అందించాలి:**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తూ జవహర్ నవోదయ విద్యాలయాలను పటిష్టంగా నిర్వహించాలని డిఆర్ఓ మధుసూదన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు డిఆర్ఓ అధ్యక్షతన జవహర్ నవోదయ విద్యాలయాలకు సంబంధించి మేనేజ్మెంట్, అడ్వైజరి కమిటీ మరియు జిల్లాస్థాయి ఆహార కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు, పనితీరు, నిర్వహిస్తున్న తరగతులు, ఎంపిక విధానం, విద్యార్థుల సంఖ్య, అకడమిక్ కార్యక్రమాలు, లైబ్రరీ, ల్యాబులు, విజ్ఞాన్ జ్యోతి ప్రోగ్రాం, పీఎం శ్రీ ప్రోగ్రాం తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నారమరాజు పల్లి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ గీత సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయంలో 6 నుంచి 12వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నామనిఇందులో ప్రస్తుతం 279 మంది బాలురు, 150 మంది బాలికలు మొత్తంగా 429 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. పదిమంది దివ్యాంగులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఉచిత వసతితో సహా జవహర్ నవోదయాలలో విద్యతోపాటు యూనిఫారపదవ తరగతి పరీక్షల నిర్వహణపై మాట్లాడుతున్న డిఆర్ఓ మసూదన్ రావు

# శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి చేర్యాల పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను సందర్శించిన కిచెన్ హాల్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో వంట సరుకులను పరిశీలించి పెరిగిన డైట్ చార్జీల ప్రకారం నాన్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వండి విద్యార్థులకు వడ్డించాలని ప్రిన్సిపాల్ పుల్లయ్యను ఆదేశించారు. అలాగే విద్యాలయంలో ప్రహరీ గోడ మరమ్మత్తులు, డార్మెటరీలో కిటికీల రిపేర్లు, రైస్ స్టీమ్ యూనిట్ లకు ఈడబ్ల్యూఐడిసి ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు పంపించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

ముస్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి ఆస్పత్రిలో వివిధ గదులను పరిశీలించారు. ఏఎన్ సి,ఓపి స్టాఫ్ అటెండెన్స్ ఆరోగ్య మహిళ తదితర రిజిస్టర్ లను పరిశీలించి బాలింతల వివరాలను సరిగా నమోదు చేసి ఏ నెల ఎంతమంది ప్రసవాలు జరిగే అవకాశం ఉందో మానిటరింగ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రి వైద్యాధికారి సెలవులో ఉన్నారని సిబ్బంది తెలపగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ కు ఫోన్ చేసి నిర్ధారించుకున్నారు. ఫార్మసీలో మెడిసిన్ ను పరిశీలించి మెడిసిన్ ఎక్స్పైరీ రిజిస్టర్ సరిగా మెయింటైన్ చేయకపోవడంతో కొంత అసహనం వ్యక్తం చేసి మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని, ఎక్స్పైరీ రిజిస్టర్ మైంటైన్ చేసి ఎక్స్పైరీ అయిన మెడిసిన్ ని వాడకుండా వాటి స్థానంలో ముందుగానే మెడిసిన్ తెప్పించుకోవాలని ఫార్మాసిస్టును ఆదేశించారు. ప్రతి నెల ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలతో పీహెచ్సీ స్థాయి రివ్యూ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది రజిత, రమేష్, జ్యోతి ఉన్నారు.

తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని తాసిల్దార్ ఆదేశించారు.

మున్సిపల్ కార్యాలయ భవనంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి డార్మెటరీ, కిచెన్ హాల్, స్టోర్ రూమ్లను పరిశీలించి పెరిగిన డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, ఆహారం వండే సరుకులను నాణ్యమైన వాటిని తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజయ్య, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యనారాయణ లను ఆదేశించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట చేర్యాల తహసిల్దార్ సమీర్ ఖాన్, ఎంపీడీవో మహమూద్ అలీ ఉన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆళ్లగడ్డ క్రీడాకారుడు,,

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈనెల 18వ తేదీ నుండి 21 వా తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే సబ్ - జూనియర్ హ్యాండ్ బాల్,,పోటీలకు ఆళ్లగడ్డ విశ్వశాంతి స్కూల్ విద్యార్థి నాగ ఉత్తేజ్ ఎంపిక అయినట్లు విశ్వశాంతి స్కూల్ నిర్వాహకులు శ్రీ, శ్రీనాథ్ రెడ్డి గారు , హెడ్ మిస్సెస్ శ్రీ వరలక్ష్మి గారు తెలిపారు ,,

శ్రీనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ మా విశ్వశాంతి స్కూల్లో గతంలో కూడా ఫుట్బాల్, క్రికెట్, హ్యాండ్ బాల్ ,, సాఫ్ట్ బాల్,,యోగ,, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారని , క్రీడలను ప్రోత్సహించడంలో , మేము , క్రీడాకారులకు, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు ,, క్రీడాకారుల శిక్షణ ఇచ్చినటువంటి ,, వ్యాయామ ఉపాధ్యాయుడు ,, విక్రమ్ గారికి ,, కోచ్ డిపి సుబ్బారాయుడు ,, అభినందిస్తూ, విద్యార్థిని విద్యార్థులకు ,, ఇంకా మెరుగైన శిక్షణ ఇవ్వాలని చెప్పారు,,,

## సర్పంచ్ సొంతనిధులతో మట్టి రోడ్డు ఏర్పాటు హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

**ఉదయం న్యూస్ రుద్రవరం**




ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండల పరిధిలోని తిప్పారెడ్డి పల్లె , లింగం దీన్నే గ్రామముల మధ్య వున్నా దారి కొన్ని యేండ్లుగా పడుబాటు అయిపోయింది. నరసాపురం గ్రామ సర్పంచ్ పెద్ద పక్కిరా స్పందించి చొరవ తీసుకొని తమ సొంత నిధులు 2,లక్షల 50 వెలతో మట్టి రోడ్డు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద పక్కిర మాట్లాడుతూ శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పారువేట పల్లకి తిప్పారెడ్డి పల్లె నుండి లింగం దీన్నే కు పోవడానికి దారి సుమారు 15 సంవత్సరముల నుండి పడుబాటు అయ్యిందన్నారు, ఈ ఏడాది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి తిప్పారెడ్డి పల్లె నుండి లింగం దీన్నే గ్రామానికి పోవడానికి గ్రామాల మధ్య మట్టి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందనారు. తమ సొంత నిధులతో ఈ దారి ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రెండు గ్రామాల మధ్య దారి ఏర్పడడం తో ఇరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.దర్గేష్ నియామకం.



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.దర్గేష్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ బి.దర్గేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దర్గేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు.

# ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమః

**ఉదయం న్యూస్**

అందరూ సిరిసంపదలు కోరుతూంటారు. అవి కోరగానే వచ్చేవి కావు. అవి వరింపదగిన వారినే వరించి వస్తాయి. అంటే వాటికై మనం కొన్ని అర్హతలు కలిగి ఉండాలి. లక్ష్మీ అంటే ధనం ఒక్కటే కాదు, 8 విధాలైన కోరికలను లక్ష్ములుగానే వ్యవహరిస్తున్నాం. ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గృహలక్ష్మి, సంతానలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, మోక్షలక్ష్మి. లక్ష్మీదేవి ఎక్కడ ఉండదంటే:అం"యత్ర నాస్తి హరేఃపూజా, తదీయ గుణకీర్తనం నోత్సుకశ్య ప్రశంసాయం నయామి తస్యమందిరం"శ్రీహరి యొక్క పూజ, కీర్తన, ఉత్సుకత లేని వారి ఇంట నేను ప్రవేశించను అని లక్ష్మీదేవియే స్వయముగా చెప్పినది. మిట్టమధ్యాహ్నం దాక నిద్ర పోవడం, ఇంటిని శుభ్రంగా ఉంచకపోవడం. గురువులను, తల్లితండ్రులను దూషించడం, దూషణలు చేసేవారి ఇంట లక్ష్మీదేవి ఉండదు.

'సిరి తా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరి తా పోయిన పోవును
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ"

సంపద కలుగునపుడు కొబ్బరి కాయలోనికి



నీరువచ్చు విధముగానే రమ్యముగా కలుగును. సంపద పోవునపుడు ఏనుగు మ్రింగిన వెలగపండులోని గుంజు మాయమగు విధముననే మాయమయిపోవును. చిత్తశుద్ధి ఉన్నచోటనే విత్తశుద్ధి ఉంటుంది. లక్ష్మీదేవి ఒక్కొక్క మన్వంతరంలో ఒక్కొక్కవిధానంలో ప్రకటితమైనది. (1) స్వాయంభువ మన్వంతరంలో దైత్య గర్భంలో బృగుమహర్షికి కూతురైనది. అప్పుడు అమ్మవారి పేరు "భార్గవి". ఇదొక్కటే అమ్మవారు గర్భసంజాత అయిన సన్నివేశం.(2) స్వారోచిష మన్వంతరంలో అగ్ని నుండి అవతరించింది. (3) ఔత్తమ మన్వంతరంలో జలరాశి నుండి

(4) తామస మన్వంతరంలో భూమినుండి (5) రైవత మన్వంతరంలో బిల్వవృక్షము నుండి (6) చాక్షుష మన్వంతరంలో సహస్రదళపద్మం నుండి (7) వైవస్వత మన్వంతరంలో (ఇప్పుడు జరుగుతున్న మనువు కాలంలో) ఇంద్రునికి దుర్వాశుని శాపం కారణంగా, నశించిన సంపదలను అనుగ్రహిస్తూ, మహర్షుల ప్రార్థనతో క్షీరాసాగర మధనంలో ఆవిర్భవించింది. ఫాల్గుణ చతుర్దశితో కూడిన పూర్ణిమ - ఉత్తర ఫల్గునీ నక్షత్రంలో జరిగింది కావున ఆ రోజునే శ్రీలక్ష్మీ జయంతిగా జరుపుకొంటాము.

శ - ఆనందం, ర - తేజస్సు, ఈ - లక్ష్మి, కనుకనే ఆనంద తేజస్సులు అమ్మరూపం. లక్ష్మీదేవియే స్వాహా రూపంతో దేవతలకు "హవ్యాన్ని", స్వధా రూపంతో పితృదేవతలకు "కవ్యాన్ని" (పితృదేవతలకియ్యదగిన అన్నము) చేరుస్తుంది.

??లక్ష్మీ స్థానాలు:

కన్యలు, ముత్తైదువులు, ఆభరణాలు, పసుపు, కుంకుమ, గోశాల, పర్వతాలు, చదువు, నదులు, సరోవరాలు, మంచిమాటలు, వికసించిన పద్మాలు ఇలా వస్తు రూపేణా, స్థలరూపేణా, వ్యక్తిరూపేణా అమ్మవారు మనతోనే ఉంటారు.

"ఆశ, శ్రద్ధ, ధృతి, కాంతి, విజయం, వినయం, సహనం" అనేవి సప్తశ్రీలు. ఈ సప్తశ్రీలను ముందుండి నడిపించేది "పురోగా" అనే లక్ష్మి. కనుక అష్టశ్రీలు మనలో స్థిరంగా ఉండాలంటే శ్రీదేవిని ఉపాసిస్తూ, సత్యధర్మాలని పాటిస్తూండాలి. లక్ష్మీదేవి స్వరూపమైన శ్రీసూక్తంలో 15 ఋక్కులు ఉన్నాయి. శ్రీసూక్తం దేవి మూర్తులన్నింటికీ ప్రతీక. దీనిలోని ఒక్కోమంత్రం ఒక్కో ఫలితాన్ని ఇస్తుంది. నియమానుసారం జపించి హోమం చేయడంద్వారా ఫలితాన్ని పొందవచ్చు అని పెద్దల సారాంశం. అవి (1) దారిద్ర్యనాశం (2) దుఖఃనాశం

(3) కష్టహరణం (4) అన్నమవస్త్రసమృద్ధి (5) సుఖసంసార జీవనం (6) సౌభాగ్యం (7) ధనప్రాప్తి (8) ఉన్నతాధికార ప్రాప్తి (9) భాగ్యం (10) భోగం (11) ఆనందం (12) వంశవృద్ధి (13) దేవి దర్శనానుగ్రహం (14) ముఖ్తి (15) భోగమోక్ష రూపమైన జీవన్ముక్తి.

ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ప్రపంచంలో "మంచి" అనేది ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా, ఏదైనా అది లక్ష్మీ అమ్మవారి స్వరూపమే.

# యాసిడ్ దాడులను సహించేది లేదు

**రాయచోటి, ఫిబ్రవరి 14:**

ఉదయం ప్రతినిధి అన్నమయ్య జిల్లాలోని పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలం, ప్యారంపల్లి గ్రామానికి చెందిన గౌతమి అనే మహిళపై యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి యాసిడ్ దాడికి గురైన మహిళలను మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి, శ్రీరామ్ చిన్నబాబు లతో కలిసి మంత్రివర్యులు మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బాధితురాలని, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూగుర్రంకొండ మండలం, ప్యారంపల్లెకు చెందిన గౌతమి అనే మహిళ డిగ్రీ పూర్తి చేసుకొని బ్యూటిషన్ పని చేసుకుంటూ ఉండేదన్నారు. ఈమెపై గణేష్ అనే వ్యక్తి యాసిడ్




దాడికి పాల్పడం జరిగిందని యాసిడ్ దాడికి పాల్పడిన వ్యక్తిని కేవలం 15 నిమిషాల లోనే అదుపులోకి తీసుకుని నిందితుడిని రిమాండ్ కు పంపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలపై యాసిడ్ దాడులకు పాల్పడే వ్యక్తులను సహించేది లేదని అలాంటి వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ఉండేందుకు మహిళలు ముందస్తు జాగ్రత్తగా పోలీసులను ఆశ్రయించాలన్నారు. యాసిడ్ దాడికి గురైన మహిళను మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బెంగళూరుకు తరలించి అక్కడ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యాసిడ్ బాధితురాలు ఆరోగ్యం గురించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ఫోన్ చేసి బాధితురాలి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాసిడ్ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలు పూర్తిగా కోరుకునేంతవరకు ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు తీసుకోవడం జరుగుతుందని నారా లోకేష్ మంత్రివర్యులకు తెలిపారు. చిన్నమండెం మండలం, అరబ్ వీధికి చెందిన రాఖీబ్ ఖాన్ మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాఖీబ్ ఖాన్ ప్రతి ఒక్కరితో ఎంతో సౌమ్యంగా ఉండేవాడని ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరంరాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కె.వి పల్లె మండలం, యర్రగుండ్లవాండ్లపల్లె, చీనేపల్లి గ్రామానికి చెందిన మంత్రివర్యుల సోదరి... మామ బలరామిరెడ్డి మృతి చెందడంతో శుక్రవారం ఆయన భౌతిక కాయానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఘన నివాళులర్పించారు.

## బద్వేల్ డిగ్రీ (1,3,5) సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ నిలిచిన రాచపూడి నాగభూషణం కళాశాల

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో బద్వేలు రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను చూపారని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ తెలిపారు. మొత్తం 13 గ్రూపులకు గాను12 గ్రూపుల్లో యూనివర్సిటీ ఫస్ట్ లో నిలిచిందన్నారు. అన్ని గ్రూపుల నుండి మొదటి సెమిస్టర్ లో 11 మంది విద్యార్థులు10 కి 10 పాయింట్లు సాధించినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. దాదాపు 50 మంది కి పైగా విద్యార్థులు9.0 పైన ఎస్.జి.పి.ఏ. సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి , సెమిస్టర్ లో 10 కి 10, బి సి ఎ మొదటి , మూడవ సెమిస్టర్ లో9.5, బీకాం మొదటి, మూడవ సెమిస్టర్ లో9.5, ఒకేషనల్ డైరీ సైన్స్ మొదటి సెమిస్టర్ లో10 పాయింట్లు సాధించడంతో కళాశాల టౌన్ ఫస్ట్ లో నిలిచిందని ఆయన అన్నారు. మంచి మార్కులు సాధించి కళాశాలని ఉన్నత స్థానంలో ఉంచినందుకు ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు బాల ఓబులేసు, అశోక్, లక్ష్మీదేవి, రాధా, షాహినా, రామసుధ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# ఈనెల 19న ఫామ్‌హౌస్ నుంచి బయటకు కేసీఆర్!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు రెడీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బయటకు రాని ఆయన ఇప్పుడు పార్టీ విస్తృత కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 19వ తేదీన తెలంగాణ భవన్ కు రావాలని కార్యవర్గ సభ్యులందరికీ సమాచారం పంపారు. పార్టీ కార్యాచరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొన్ని కిలక నిర్ణయాలను ప్రకటించే ముందు కేసీఆర్ ఇలాంటి సమావేశాలను ఏర్పాటు చేస్తారు.

ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు. ఈ కారణంగా బీజేపీని గెలిపించడానికే ఈ నిర్ణయం తీసుకుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. ఇలాంటి సమయంలో, ఆ ప్రచారం ఉధృతంగా జరిగితే మరింత నష్టం జరిగే అవకాశం ఉంది. దీనికి చెక్ పెట్టడానికి కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ తో పాటు బీజేపీ పై కూడా ఈ సమావేశంలో విమర్శలు చేసే అవకాశం ఉంది. అయితే కార్యకవర్గ సమావేశాల్లో మాట్లాడిన విషయాలు బయటకు వస్తాయి కానీ, ఎప్పుడూ రికార్డెడ్ గా బయటకు రావు రికార్డు చేస్తారో లేదో స్పష్టత ఉండదు.

ఇటీవల వారానికి ఒక్కసారి అయినా పార్టీ నేతలను కలుస్తున్నారు. అప్పుడు కొన్ని ప్రకటనలు చేస్తున్నారు. త్వరలోనే వస్తానని బహిరంగసభ జరుపు కుందామని చెబుతున్నారు. గజ్వేల్ లో బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల ప్రకటన వస్తే అలాంటి సభ పెట్టాలనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా తేదీలు ప్రకటించలేదు. విస్తృత సమావేశం తర్వాత కేసీఆర్ ఇక రెగ్యులర్ సమావేశాల్లో పాల్గొంటారా, లేక పోతే మళ్లీ ఫామ్ హౌస్‌కు వెళ్తారా అన్నది అప్పటి పరిస్థితుల్ని బట్టి నిర్ణయించుకునే అవకాశం ఉంది.

# కల్తీ నెయ్యి కేసు నిందితులకు 5 రోజుల కస్టడీ..?

**తిరుపతి, ఉదయం న్యూస్**

ఎపి శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగానికి సంబంధించిన కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అరెస్టైన నలుగురు నిందితులను పోలీసు కస్టడీకి ఇస్తూ తిరుపతి రెండో అదనపు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్, వైష్టవి డెయిరీ సీఈవో అపూర్వ చావ్డాలను 5 రోజులపాటు పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారించనున్నారు.



# సికింద్రాబాద్ కంటోన్మెంట్ చికెన్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వణికిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని రసూల్ పురా అన్నా నగర్‌లోని పలు చికెన్ సెం టర్లపై శుక్రవారం ఆరోగ్య, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.

తనిఖీల్లో పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా పట్టుబడింది. 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న కుళ్లిన చికెన్‌ను డెయిరీ ఫాం రోడ్డులోని ట్రెంచింగ్ మైదానం వద్ద గొయ్యి తీసి పాతిపెట్టినట్లు హెల్త్ విభాగం సూపరింటెండెంట్ దేవేందర్ తెలిపారు.

అన్నానగర్ లోని ఓ చికెన్ దుకాణంపై ఫిర్యాదు అందగా, ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి కంటోన్మెంట్ అధికారులు వెంటనే దాడులు జరిపారు.

ఎస్ఎస్ఎస్ చికెన్ సెంటర్, రవి చికెన్ సెంటర్ లాంటి దుకాణాలపై దాడులు చేసి. 5 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను స్వాధీనం చేసుకు న్నారు. నగరంలోని పలు వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించారు.

మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతు న్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు చెప్పారు. చికెన్ పాడవకుండా ప్రమాదకర మైన ఫార్మలిన్ కలుపుతు న్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారుల గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను పట్టుకున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేసి వ్యాపారులపై కేసు నమోదు చేశారు.

# విద్యార్థులకు ఎగిరి గంతేసే వార్త..!

**ఇకపై సర్టిఫికెట్లు పోయినా పర్లేదు అపార్ ఐడి ఉంటే చాలు:**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులందరికీ అపార్ ఐడీ అందించాలని ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టింది. వచ్చే జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఇప్పటికే అన్ని వర్సిటీలు, కళాశాలల యాజమాన్యాలను ఆదేశాలు జారీచేసింది.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ వన్ నేషన్-వన్ స్టూడెంట్ పేరిట 12 అంకెల ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. అదే అపార్ గుర్తింపు సంఖ్య ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించింది.

అందులోభాగంగానే,అపార్ ఐడీలను రూపొందించడంలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది అంబేద్కర్ యూనివర్సిటీ. ఇప్పటికే 75 శాతం అపార్ ఐడీలను క్రియేట్ చేసింది.

విషయాన్ని రెండ్రోజుల క్రితం జాతీయ స్థాయిలో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కళాశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. దీంతో కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని అభినందించారు. 100 శాతం అపార్ ఐడీలు అతి త్వరలోనే పూర్తిచేసి రికార్డ్ క్రియేట్ చేయాలన్నారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా యం.పీ 5 రైఫిల్ గ్లాక్ పిస్టల్ తో ఫైర్ చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. శిక్షణలో భాగంగా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్ లో పోలీస్ అధికారులకు 9 ఎం ఎం పిస్టల్, మరియు ఇతర వెపన్స్ తో ఫైరింగ్ చేశారు. జిల్లాలో ఉన్న పోలీస్ సిబ్బంది ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ వెపన్స్ తో ఫైరింగ్ చేయడం జరిగింది.

మరియు ఫైరింగ్ చేస్తున్న అధికారుల సిబ్బంది యొక్క ఫైరింగ్ విధానాన్ని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుంది. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుంది. సమీపం నుంచి ప్రత్యర్థిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల గురించి పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

పోలీసు విధుల నిర్వహణలో, శాంతి భద్రతల రక్షణలో సాంకేతికత తోపాటు ఆయుధ పరిజ్ఞానం అవసరం ఉంటుంది అని తెలిపినారు, పోలీసు సిబ్బంది అందరూ ఫైరింగ్ చేయడం జరిగిందన్నారు

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు

శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలన్నారు.

ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని అభినందించి త్వరలో రివార్డు, అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు

ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఆర్ఐలు విష్ణు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్ అర్ఎస్ఐలు, రంజిత్, బాలకృష్ణ, సాయి చరణ్, నిరంజన్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో అధికారులకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేస్తూ ఫైరింగ్ ప్రాక్టీస్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్న అధికారులు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, సతీష్, పురుషోత్తం రెడ్డి, సుమన్ కుమార్, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు, సిఐలు ఎస్ఐలు మరియు జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది రాణా,ను భారత్ కు అప్పగించేందుకు ట్రంప్ ఆమోదం



హైదరాబాద్:-ముంబై ఉగ్రదాడుల్లో నిందితుడిగా ఉన్న తహవ్వూర్ రాణాని భారత్‌కి అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. వైట్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు.ముంబై ఉగ్రవాది దాడి కుట్రదారుల్లో ఒకరైన తహవ్వూర్ రాణా,ను, ప్రపంచంలోని అత్యంత దుర్మార్గులలో ఒకరిని భారతదేశంలో న్యాయం ఎదుర్కొనేందుకు అప్పగిం చడానికి మా పరిపాలన ఆమోదం తెలిపిందని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నానని, డోనాల్డ్ ట్రంప్ అన్నారు.. అతను న్యాయం ఎదుర్కొ నేందుకు భారతదేశానికి తిరిగి వెళ్తున్నాడు" అని ట్రంప్ అన్నారు.ముంబై ఉగ్రవాద దాడుల్లో దోషిగా తేలిన రాణా ప్రస్తుతం అమెరికా లాస్ ఏంజిల్స్ జైలులో ఉన్నారు. రాణాను అప్పగించాలని భారత్ ఎప్పటి నుంచో ఒత్తిడి తెస్తోంది. పాకిస్తాన్ మూలానికి చెందిన కెనెడియన్ పౌరుడైన రాణా, ఉగ్రవాద దాడుల్లో కీలక వ్యక్తి అయిన "దావూద్ గిలానీ"గా పిలువబడే పాకిస్తానీ అమెరికన్ ఉగ్రవాది డెవిడ్ కోల్మన్ హెడ్లీతో సంబంధం కలిగి ఉన్నాడు.

దాడుల కోసం హెడ్లీ లష్కరే తోయిబా ఉగ్రసంస్థకు సాయం చేశాడు. ప్రపంచ వ్యాప్తంగా రాడికల్ ఇస్లా మిక్ ఉగ్రవాద ముప్పుని ఎదుర్కోవడానికి భారత్, అమెరికా గతంలో ఎన్నడూ లేని విధంగా కలిసి పనిచే సాయి,అన్నారు. డోనాల్డ్ ట్రంప్ నేరస్థుల అప్పగింతకు అనుమతి ఇచ్చినందుకు ట్రంప్‌కు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాలు వివిధ రంగాల్లో తమ సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అంగీకరించాయి. వాణి జ్యం, ఇంధనం, రక్షణ రంగాల్లో పలు ఒప్పందాలు జరిగాయి.

# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు ఏర్పాటు చేయాలి**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీడి కి వినతిపత్రం**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 14**

పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాకలి. కృష్ణ,మండల ఉపాధ్యక్షులు సి.బజారి వై.నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి (బికెఎంయూ) ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై ఏపీడి పక్కిరప్ప మరియు ఏపీవో రాజు నాయక్ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వడంలో పాలక ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పని ప్రదేశంలో కనీసం వసతులు కల్పించకపోవడం వల్ల ఉపాధి కూలీలు పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, 500 రూపాయలు కనీస వేతనం చెల్లించాలన్నారు. గ్రామాలలో వలసల నివారణకు ఉపాధి హామీ పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకునే పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలీచాలని వేతనాలు ఉండటంవల్ల తమ పిల్ల పాపలతో సుదూర ప్రాంతాలకు వలసలకు వెళ్లే దుస్థితి దాపురించిందన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచి, 500 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధి కూలీకి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు సకాలంలో మంజూరు చేయాలని లేని పక్షంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భాస్కర్, నరేష్, శంకర్, రఫీ, కోదండ, డేవిడ్, శ్రీనివాసులు, కోదండ రాముడు పాల్గొన్నారు.

# బద్వేలు నియోజకవర్గంలో చెక్ డ్యాములు పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్ జిల్లా.. బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలంలోని పెదుళ్లపల్లె కొండ ప్రాంతంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన రాక్ ఫీల్డ్ చెక్ డ్యామ్, మరో ప్రాంతంలో నిర్మించిన వాటర్ షెడ్ చెక్ డ్యామ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి. చెక్ డ్యాము, వాటర్ షెడ్ నిర్మాణంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని, పనుల వివరాలను వాటర్ షెడ్ డెవెలప్మెంట్ కమిటీ సభ్యులను అఫిజి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చెక్ డ్యాములు, వాటర్ షెడ్ పనుల నిర్వహణపై.. సరైన సమాధానం, వివరణలు తెలుపలేక పోయిన డ్వామా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. అనంతరం పెదుళ్లపల్లె గ్రామాన్ని పరిశీలించి.. అక్కడి అవసరాలు, సమస్యలు, గ్రామస్థులు, రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్. ఉద్యాన పంటల సాగుకు పెదుళ్లపల్లె గ్రామ పొలాలు అనువుగా ఉన్నాయని.. ఉద్యాన పంటల సాగువైపు రైతులు అవగాహన పెంచుకోవాలని, గ్రామస్థులు, రైతులను సలహా ఇచ్చిన జిల్లా కలెక్టర్. ఉద్యాన పంటల సాగుపై.. రైతుల్లో చైతన్యం తీసుకురావాలని డ్వామా పిడిని ఆదేశిస్తూ.. పెదుళ్లపల్లె గ్రామాన్ని ఉద్యాన సాగులో మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తామని తెలిపిన జిల్లా కలెక్టర్. అనంతరం పెదుళ్లపల్లె గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించి.. సచివాలయ సిబ్బంది వివరాలు, అక్కడ అందిస్తున్న పౌర సేవలు, అటెండెన్స్.. తదితర వివరాలపై అరా తీసిన జిల్లా కలెక్టర్. అనంతరం బి.కోడూరు మండలం మున్నెల్లి, ఐత్రంపేట గ్రామాల్లో భూ సమస్యలపై రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి.. సంబంధిత భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, బి.కోడూరు తహసీల్దార్ మధు నాయక్, డ్వామా పీడి ఆది శేషారెడ్డి, పెదుళ్లపల్లె గ్రామపెద్దలు, మండల రెవెన్యూ, డ్వామా సిబ్బంది తదితరులు.

ఉదయం న్యూస్



## హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం... ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణంలో అర్బన్ ఎస్సై సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారుహెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని బద్వేల్ పట్టణంలోని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పలు ప్రధాన రహదారులలో బైకుల మీద తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు, అనంతరం అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ శేఖర్ రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈకార్యక్రమంలో బద్వేల్ అర్బన్ రూరల్ పోలీస్ సిబ్బంది మరియు డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం, పెట్రోల్ బంక్ సిబ్బంది మరియు వివిధ ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం మరియు మెకానిక్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విమాన రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



విమానయాన రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రీజినల్ హెడ్ పి. జగదీశ్వర్‌తో పాటు ఇండిగో ఎయిర్‌లైన్స్‌కి చెందిన తన హెచ్ఆర్ బృందంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానయాన రంగంలో అవకాశాలపై చర్చించారు. యువతకు ఉద్యోగ అవకాశాలపై ఇండిగో ఎయిర్‌లైన్స్ సానుకూల స్పందనను వ్యక్తం చేసింది. వారు హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్థానిక యువతకు విమానయాన పరిశ్రమలో కెరీర్ అవకాశాలను అన్వేషించే అవకాశాన్ని అందిస్తామన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో విద్య వ్యవస్థ లో ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకురావాలని యోచిస్తున్న రేవంత్ రెడ్డి, సర్కార్ ప్రయోగాత్మకమైన అడుగులు వేస్తుంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా రెసిడెన్షి యల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి, ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రతిపాదిత స్థలాలు రెసిడె న్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నా య స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్త య్యేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.

## పౌర వద్ద భద్రతా దళాలపై ఉగ్రవాది దాడుల

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




2019 ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం మూడు గంటల 15 నిమిషాలకు జమ్మూ కాశ్మీర్ లోని అవంతి పౌర వద్ద భద్రతా దళాలపై ఉగ్రవాది దాడులలో అసువులు బాసిన మన అమరవీర జవానులకు అశ్రునివాళి అర్పిస్తూ సెల్యూట్ చేస్తూ బ్లాక్ డే కార్యక్రమాన్ని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి మరియు ఓబన్న మరియు ఆవోప సేవా సంస్థ ఆళ్లగడ్డ టౌన్ అధ్యక్షులు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి అమరవీర జవానుల చిత్రపటానికి పూలమాల అర్పించి జై జవాన్, జై జై జవాన్, మన హీరో జవాన్, నా హీరో జై జవాన్ భారత్ మాతాకీ జై జై భారత్ జై జై భారత్ అంటూ నినాదాలతో అమర వీర జవానులను స్మరించుకొని సెల్యూట్ చేసి నివాళి అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు

# రేవంత్ కొడితే ఎలా ఉంటుందో కేసీఆర్ కు మరోసారి చెప్పాల అనుకుంటున్నారా..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





ఏడాదిగా మంత్రివర్గ విస్తరణపై రేవంత్ సైలెంట్ గా ఉన్నది బీఆరెస్ ను దెబ్బతీసేందుకేనా ఎవరెన్ని విమర్శలు చేసినా వ్యూహంలో భాగంగానే రేవంత్ మౌనం వహించారా? అంటే అవుననే సమాధానం వస్తోంది.

నేను కొడితే మామూలుగా ఉండదు.. ఉట్టిగా కొట్టడం నాకు రాదు అంటూ ఫామ్ హౌజ్ లో హెచ్చరికలు చేసిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు మరోసారి తన సత్తా ఏంటో చూపించేందుకు సీఎం రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కాదు తను కొడితే ఎలా ఉంటుందో రుచి చూపించాలని ఫిక్స్ అయినట్లు సమాచారం. అందుకోసం బీఆర్ఎస్ ఎల్పీ విలీనంపై కన్నేసినట్లు పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. ఈ ఎమ్మెల్యేలపై ఎప్పటివరకు చర్యలు తీసుకుంటారో చెప్పాలని స్పీకర్ ను సుప్రీంకోర్టు ఆదేశించడంతో, ఇక ఉప ఎన్నికలు తథ్యమంటూ బీఆర్ఎస్ వాయిస్ రైజ్ చేస్తోంది. దీంతో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు లోను ఓ రకమైన నిస్తేజం కనిపిస్తోంది. బీఆర్ఎస్ దూకుడు పెంచుతున్న నేపథ్యంలో వారికి చెక్ పెట్టేందుకు రేవంత్ తనదైన వ్యూహాల్లో నిమగ్నం అయినట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయింపు అంశాల్లో ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు లేకుండా ఉండేలా బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకునేలా మంత్రాంగం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. నగరానికి చెందిన ఓ మాజీమంత్రి ద్వారా సంప్రదింపులు కొనసాగుతున్నాయని సమాచారం. మరో 16మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేరేతే బీఆర్ఎస్ ఎల్పీ విలీనం ఖాయం. దీంతో గతంలో జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవడంతోపాటు, సరైన సమయంలో బీఆర్ఎస్ ను దెబ్బతీసినట్లు అవుతుందనే ఆలోచనతో రేవంత్ అడుగులు వేస్తున్నట్లు చెబుతున్నారు.




## నా సొంత చెల్లిగా భావిస్తున్నా యాసిడ్ బాధితురాలి తండ్రికి మంత్రి లోకేశ్ ఫోన్

**అమరావతి, ఉదయం న్యూస్**

ప్రేమ పేరుతో యువతికి వేధింపులుయువతిపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడిన యువకుడుతలపై కత్తితో పొడిచి, నోట్ల యాసిడ్ పోసి అత్యాచారంచికిత్స పొందుతున్న బాధితురాలు..

బాధితురాలి తండ్రితో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంపల్లెకు చెందిన యాసిడ్ బాధితురాలు తండ్రి జనార్ధన్ కు మంత్రి నారా లోకేశ్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. ఆయనకు పూర్తి భరోసా ఇచ్చారు. చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడిచేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం, అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను. అంటూ మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

అక్కడే ఉన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తో కూడా మాట్లాడిన లోకేశ్ బాధితురాలు కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా సూచించారు.

## యాసిడ్ దాడి ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం..?

**అన్నమయ్య జిల్లా, ఉదయం న్యూస్**



ఏపీ అన్నమయ్య జిల్లా గుర్రంకొండ ప్యారంపల్లెలో యువతిపై యాసిడ్ దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.

## తక్షణమే సమస్యలు పరిష్కరిస్తున్న ఎంపీడీవో ప్రేమ్ సాగర్...



కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయుడు..

**డుంబ్రిగుడ ఉదయం న్యూస్**

మండలంలోని అరమ పంచాయతీ పుల్గాడ ఎంపీపీ పాఠశాల లో ఉన్న మంచినీరు అందించే బోరు మరమ్మత్తులకు గురవడంతో పాఠశాల విద్యార్థులు పలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను బోరు మరమ్మత్తులు చేపట్టాలని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగరకు వినతి పత్రం అందించారు. దీంతో మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ తక్షణమే స్పందించి అప్పటికప్పుడే మంచినీటి అందించే బోరును మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు నిరంధించడంతో ఆ పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపి ఇటువంటి అధికారులు ఉంటే ఎటువంటి సమస్యలు అయినా తక్షణమే పరిష్కరిస్తారని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఏదేమైనాప్పటికీ విద్యార్థులకు అందించే మంచినీటి బోరు తక్షణమే మరమ్మత్తు చేయించడం వల్ల ఇటువంటి అధికారిని మెచ్చుకోక తప్పడం లేదు...

## ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన స్తంభానికి కట్టేసి కొట్టిన స్థానికులు ..??

**ప్రకాశం ఉదయం న్యూస్**



:-కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకున్న ఘటన వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టిన ఉపాధ్యాయుడు విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు నిలదీయగా మీరేంటి నాకు చెప్పేది అంటూ వారిపై ఎదురుదాడికి దిగిన ఉపాధ్యాయుడు రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసిన స్థానికులు అనంతరం పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పీఎస్‌కు తరలింపు విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి (%వీజూ%) నాయక్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా...

## స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమర్రి మండలం మద్దూరు గ్రామం నందు నంద్యాల జాతీయ అందత్వ నివారణ సంస్థ ద్వారా స్కూలు పిల్లలకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామ సర్పంచ్ కసినేని చిన్న ఓబులేసు ఆధ్వర్యంలో ఐదు మంది పిల్లలకు అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్, కంటి వైద్య నిపుణులు ఎస్ రమేష్, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, వెంకటసుబ్బయ్య, ఎం ఎల్ హెచ్ పి మహబూబ్ హుస్సేన్, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశ వర్కర్ కొండుగాళ్ల పద్మావతి, విజయమ్మ, 104 సిబ్బంది, డి ఈ ఓ, హరి మరియు పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వం ముస్లిమ్స్ సమాజం

**ఉదయం న్యూస్**



ముస్లిం ఉద్యోగాలకు గంట వెసులుబాటు పట్ల హర్షం పవిత్ర ప్రతిరోజు ముస్లిం ఉద్యోగుల గంట ముందే ఇళ్లకు వెళ్లేలా వే సూలు పాటు కల్పించడం పట్ల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి తుల్లా శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం ముస్లిమ్స్ సమాజం పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు ఎంత గొప్ప అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి అలాగే య రపతినేని శ్రీనివాసరావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం......

**ఉదయం న్యూస్ పొద్దుటూరు**



ప్రొద్దుటూరు పట్టణంలో కొర్రపాడు రోడ్డు రమణ మహర్షి పాఠశాల ప్రక్కన కాంప్లెక్స్ 16వ రూమ్ నెంబర్ నందు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం......

రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్దపల్లి మురళి ప్రసాద్,రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్,రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు CK కుమార్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రం మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ కార్యాలయం నేడు శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మరియు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ ప్రారంభించారు.

సందర్భంగా జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల సమస్యలకు ఎప్పుడు మేము అందుబాటులో ఉంటాం అదేవిధంగా అనేక ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. తదంతరం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసమే మేము ఈ కార్యాలయము ప్రారంభించడం జరిగినది కాబట్టి దళిత బడుగు బలహీన వర్గాలకు సమస్యలు ఏవైనా ఉంటే మా దగ్గరికి తీసుకురండి మేము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటామని ఆయన మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, రాయలసీమ అధ్యక్షులు చంద్రశేఖర్, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు CK కుమార్, రాయలసీమ కార్యదర్శి అరుణ్ కుమార్, కడప జిల్లా ఉపాధ్యక్షులు సంగటి పుల్లయ్య, నంద్యాల జిల్లా సెక్రెటరీ లక్ష్మయ్య మరియు MRPS నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేధో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని డేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..



యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు.యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది. గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని



వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర సమస్యలు.. మూత్ర వసర్జన సరిగ్గా





లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!



శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.

మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు – కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.





గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువైన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.

# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షును పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.

గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.


బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి.. తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.

తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే– వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.











# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!

పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.

విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజవారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ఎఎజూశ్రేష్ఠఎతీశీఅఎఅంఎ ంఎఎజూ–శీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.









బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.

# ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12



లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.

గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్‌ఆర్‌ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హెూం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

> రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

# సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

> అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

> ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

# బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం, 600 మంది అరెస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ నడుస్తున్నారు. యూకేలో నివసిస్తున్న 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 3 వేల మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్రమ వలసలపై తీవ్ర కఠినంగా ఉంటామని యూకే ప్రధాని తేల్చి చెప్పారు. యూకే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటివరకు బ్రిటన్‌లో ఉన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

బ్రిటన్‌లో ఉంటున్న అక్రమ వలసదారులపై.. అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గతేడాది జులైలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి నుంచే బ్రిటన్‌లో అక్రమ వలసలను లేబర్ పార్టీ అడ్డుకుంటూనే ఉంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు మొత్తం 3 వేల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు అక్కడి అధికారులు గణాంకాలు విడుదల చేస్తున్నారు. ఇందులో ఒక్క జనవరిలోనే ఏకంగా 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు బ్రిటన్ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.





ఇక యూకేలో అక్రమ వలసలపై తాజాగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని.. బ్రిటన్‌లో ఇక అక్రమ వలసలకు ముగింపు పలకనున్నట్లు తాజాగా ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. యూకేలో అక్రమ వలసలు పెరిగాయని పేర్కొన్న కీర్ స్టార్మర్.. చాలా మంది అక్రమంగా బ్రిటన్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వలసలను తాము ప్రోత్సహించమని తేల్చి చెప్పిన యూకే పీఎం.. త్వరలోనే వాటిని ముగిస్తామని స్పష్టం చేశారు. గతేడాది బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన ఈ లేబర్ పార్టీ.. ప్రధానంగా సరిహద్దు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఈ ఏడాది జనవరిలో యూకే ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బ్రిటన్ వ్యాప్తంగా వందల మంది అక్రమ కార్మికులను అరెస్టు చేశారని యూకే హెూం శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరంతా అక్రమంగా బ్రిటన్‌లోకి అడుగుపెట్టినట్లు గుర్తించారు. బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ సెంటర్లు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు బ్రిటన్ అధికారులు గుర్తించారు. దాదాపు 828 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు మొత్తంగా.. 609 మందిని అరెస్ట్ చేసినట్లు యూకే హెూంశాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు దాదాపు 3వేల మందికిపైగా అక్రమ వర్కర్లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నాయి.

అయితే వివిధ దేశాల నుంచి కొంత మందికి ఉద్యోగాల ఆశ చూపించి.. వారిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ఎంతో ప్రమాదకరమైన మార్గాల్లో బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు చెబుతున్నారు. అందులో కొందరు ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదుకుంటూ యూకేలోకి వచ్చినట్లు తాము చేసిన తనిఖీల్లో బయటపడినట్లు చెప్పారు.

అయితే ఈ అక్రమ వలసదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించే విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని బ్రిటన్ అధికారులు తెలిపారు. మరోవైపు.. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఇక.. ఇటీవలె అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా.. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్నవారిని గుర్తించి మరీ.. వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నారు.

# హైకోర్టు కేసులు వాయిదా పడేలా చేస్తున్న కుంభమేళా..

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది భక్తులు హాజరు అవుతున్నారు. రోజూ కోటి మంది వరకు వస్తూ.. పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. గత వారం రోజులుగా భక్తుల తాకిడి ఎక్కువ కాగా.. ఆ ఎఫెక్ట్ హైకోర్టుపై పడింది. ముఖ్యంగా అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13వ తేదీన ప్రారంభం కాగా.. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వెళ్తున్నారు. విదేశాల నుంచి సైతం ప్రముఖులు వస్తూ.. త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. ముఖ్యంగా వారం రోజుల నుంచి అయితే





పెండింగ్‌లో పడేలా చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పోటెత్తుతుం డగా.. రోడ్లన్నీ స్తంభించిపో యాయి. దాదాపు 60 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. భక్తులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. కేవలం కుంభమేళాకు వెళ్లే వాళ్లే కాకుండా సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా 200 నుంచి 300 కిలో మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోయాయి. 50 కిలో మీటర్లు ప్రయాణించేందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. 45 రోజుల పాటు సాగే ఈ మహా కుంభమేళా జనవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. అప్పటి వరకు ప్రజలకు ట్రాపిక్ సమస్యలు తప్పేలా లేవు.

అయితే ఈ ట్రాఫిక్ సమస్యల వల్లే ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో కేసులన్నీ గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో పడుతున్నాయి. రద్దీ వల్ల పిటిషన్ దారులు, లాయర్లు సమయానికి కోర్టుకు హాజరు కాలేకపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆ కేసులను వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు ఆల్ట్ న్యూస్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెకర్ మొహమ్మద్ జుబేర్ ఓ పిటిషన్ వేశారు. ఘజియాబాద్ దస్నా దేవి ఆలయం కేసులో నమోదు అయిన క్రిమనల్ కేసును కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు అలహాబాద్ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ కుంభమేళా ట్రాఫిక్ కారణంగా పిటిషనర్లు కోర్టుకు హాజురు కాలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక జస్టిస్ సిద్దార్థ్ వర్మ, జస్టిస్ యోగేంద్ర కుమార్ శ్రీవాత్సవ్ కేసును వాయిదా వేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల వల్ల ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కారణం వల్లే ఇరు పార్టీలకు చందిన వాళ్లు హాజరు కాలేకపోయారని స్పష్టం చేశారు. దీని కారణంగానే జుబేర్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు అరెస్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కేజ్రీవాల్ ఓటమికి ప్రధాన కారణం ఏంటి అనేది ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లినప్పుడే ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత సీఎం పదవి నుంచి తప్పుకోవడమే ఆయన చేసిన అతి పెద్ద తప్పిదం అని తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామానే.. ఆప్‌కు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జన్ సురాజ్ పార్టీ అధినేత, పోల్ స్ట్రాటజిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలు చెప్పారు. అదే సమయంలో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించారు. గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసిందని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం ఆయన చేసిన అతి పెద్ద తప్పు అని వెల్లడించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా.. ప్రభుత్వ వ్యతిరేకతనే అని చెప్పారు. ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సిందని చెప్పారు. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం.. ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే అయ్యిందని వెల్లడించారు.

అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందని.. దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం కష్టమేనని చెప్పారు. ఇక చాలా కష్టపడితే కానీ.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.

## కోతి చేసిన పనికి శ్రీలంక వ్యాప్తంగా కరెంట్ కట్!

కోతుల గురించి అవి చేసే రచ్చ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఊరికే వెళ్తున్న వారిపై విరుచుకు పడుతూ.. రచ్చ చేసే కోతులను చూస్తే ధైర్యంగా ఉండే వాళ్లకంటే భయపడే వాళ్లే ఎక్కువ. అదే ఒకటీ, రెండు కోతులు మాత్రమే ఉంటే పెద్దగా భయపడకుండా ఏ రాయో, కట్టెనో తీసుకుని వెళ్లగొడుతుంటారు. అవి కూడా జనాలు ఎక్కువ ఉంటే జంకుతుంటాయి. కానీ తాజాగా ఓ కోతి మాత్రం దేశ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెట్టింది. అది చేసిన ఓ పని వల్ల శ్రీలంక దేశ వ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది.

శ్రీలంకలో ఫిబ్రవరి 9వ తేదీ రోజు అంటే ఆదివారం.. దేశవ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. ఒక్కసారిగా దేశం మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో.. ప్రజలు అంతా తీవ్ర సమస్యలు ఎదుర్కున్నారు. ఆసుపత్రులు, కార్యాలయాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా అత్యవసరం అనుకున్న వాళ్లంతా జనరేటర్లనపైనే ఆధార పడాల్సి వచ్చింది. ఉదయం 11 గంటలకు కరెంట్ పోగా.. రాత్రయినా రాలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. సదరు ఆఫీసర్లకు ప్రజలు ఫోన్ల మీద ఫోన్లు చేశారు. అలాగే అనేక మంది సోషల్ మీడియా వేదికగా కరెంటు లేదంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





బ్రహ్మా ఆనందం ఈవెంట్‌లో చిరు మాట్లాడిన మాటల్ని ఖండించాలి.. మహిళా కమిషన్ జోక్యం చేసుకోవాలంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. కొంత మంది అమ్మాయిలు కనిపిస్తే కడుపు చేయాలని అంటే మాత్రం నోరు మూసుకుని ఉన్నారు.. తాతగా.. మనవడు కావాలని కోరుకోవడం తప్పేమీ కాదుగా.. కొడుక్కి కొడుకు పుట్టాలని, తమ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఎవరైనా కోరుకుంటారు కదా? అని అనుకోవడం లేదు.

చిరంజీవి ఇంట్లో అందరూ మనవరాళ్లే.. మనవడు లేడు. పెద్ద కూతురు సుష్మిత, చిన్న కూతురు శ్రీజ, రామ్ చరణ్‌కి కూడా కూతుళ్లే పుట్టారు. ఇలా ఇళ్లంతా మనవరాళ్లతోనే నిండిపోయింది.. ఒక్క మనవడు కూడా లేడు అని తాతగా ఆ కోరిక కోరుకోవడం తప్పేమీ కాదు. కానీ చిరంజీవి ఏదో పెద్ద తప్పు చేసినట్టుగా.. కొంత మంది కావాలనే ట్రోలింగ్ చేస్తూ టార్గెట్ చేస్తున్నారు. అయితే పిల్లలు పుట్టడం, ఎవరు పుడతారు అనేది మన చేతుల్లో ఉండదు అన్న సంగతి తెలిసిందే.

మెగాస్టార్ చిరంజీవి తన చెల్లెళ్లకు వందల కోట్ల ఆస్తిని ఇచ్చిన సంగతిని మెగా



## మెగాస్టార్‌పై ట్రోలింగ్..
# మండిపడ్డ ఎస్ కే ఎన్

ఫ్యాన్స్ గుర్తుకు చేస్తున్నారు. ఇంట్లో ఆడవాళ్లకి ఆయన ఇచ్చే గౌరవం, స్థానం అదీ.. ఓ తాతగా మనవడ్ని కోరుకోవడం తప్పేం ఉందని మెగా ఫ్యాన్స్ ట్రోలర్లకు కౌంటర్లు ఇస్తున్నారు. ఈ క్రమంలో ఎస్ కే ఎన్ స్పందించాడు. పెళ్లిళ్లు చేసి అత్తారింటికి సాగనంపిన చెల్లెళ్లకి సైతం తన స్వార్జిత ఆస్తులు పంచిన వ్యక్తిత్వం ఆయనది.. నిండైన ఫామిలీ మ్యాన్.. ఎవరినీ ఏమీ అనని మనిషి కదా.. ఊరికే అవాకులు చెవాకులు పేలటం, అనవసరంగా రాద్ధాంతం చేయటం తద్వారా ఒకరోజు శునకానందం పొందటం కొందరికి అలవాటు అంటూ కౌంటర్లు వేశాడు. ఇలా ఈవెంట్లకు బయటకు వచ్చినప్పుడు చిరంజీవి కాస్త జాగ్రత్తగా ఉండాలని, అన్ని రకాలుగా ఆలోచించి మాట్లాడాలని కూడా కొంత మంది సూచిస్తున్నారు. రాజకీయ అంశాలు, ఇలా పర్సనల్ విషయాలు మాట్లాడేప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని మెగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# ప్రభాస్ ఫ్రీగా నటించేశాడా?



విష్ణు మంచు కన్నప్ప సినిమా కోసం ప్రభాస్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా నటించేశాడట. పైగా కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ అయితే.. రెమ్యూనరేషన్ ఇచ్చేంత పెద్దవాడివి అయిపోయావా? అని విష్ణుని అడిగాడట. అలా ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారు కన్నప్పకి ఫ్రీగానే పని చేశారని విష్ణు మంచు చెప్పుకొచ్చాడు. తాజాగా విష్ణు నేషనల్ మీడియాతో మాట్లాడిన ఈ విషయాలు సోషల్ మీడియాలో, మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్నేహం కారణంగానే వారిద్దరూ ఫ్రీగా కన్నప్పలో నటించారని విష్ణు చెప్పుకొచ్చాడు.

విష్ణు ముందు నుంచీ ఈ కన్నప్ప మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నాడు. మోహన్ బాబు ఈ ప్రాజెక్టుని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడో అందరికీ తెలిసిందే. వంద కోట్లతో ఈ మూవీ తీస్తానని మోహన్ బాబు చెప్పినప్పుడు అంతా నవ్వుకున్నారు. ఈ చిత్రంలో ఎవ్వరూ ఊహించని స్టార్స్ నటిస్తారంటే అంతా జోక్ అనుకున్నారు. కానీ మోహన్ బాబు చెప్పినట్టే.. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారంతా ఈ చిత్రంలో నటించేశారు.

మోహన్ బాబుతో ఉన్న ఫ్రెండ్ షిప్ కారణంగా మోహన్ లాల్, ప్రభాస్‌లు ఈ కన్నప్పలోకి వచ్చారు. ఇక ఈ ఇద్దరూ కూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా నటించేశారట. ఈ విషయాలన్నీ కూడా ఇప్పుడు మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ప్రభాస్ ఈ మూవీ కోసం ఏం తీసుకోలేదని, కథ చెప్పిన వెంటనే.. డేట్, టైం చెప్పమని.. వచ్చి షూటింగ్ చేస్తానని అన్నాడట. ఇక మోహన్ లాల్ వద్దకు వెళ్లినప్పుడు రెమ్యూనరేషన్ గురించి మేనేజర్‌తో మాట్లాడాలా? అని అడిగినప్పుడు.. అంత పెద్ద వాడివి అయ్యావా? అని మోహన్ లాల్ అన్నాడట. కన్నప్ప టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లతో వచ్చిన నెగెటివిటీ మొత్తం శివా శివా శంకరా అనే ఒక్క పాటతో పోయింది. ఈ శివరాత్రికి శివా శివా శంకరా అనే పాటే మార్మోగిపోయేలా ఉంది. కన్నప్పపై ఇప్పుడు ఉన్న పాజిటివ్ బజ్ ఇలానే కొనసాగితే.. డే వన్ హయ్యస్ట్ కలెక్షన్స్ నమోదయ్యే ఛాన్స్ ఉంది.

# వారంలో వంద కోట్లు కష్టమేనా?



తండేల్ మూవీకి ప్రస్తుతం కలెక్షన్స్ నెమ్మదించినట్టుగా కనిపిస్తోంది. వారం రోజుల్లోనే వంద కోట్లు వస్తాయని అంతా అనుకున్నారు. కానీ తండేల్ స్పీడ్ చూస్తుంటే వారంలో వంద కోట్లు వచ్చేలా లేవు. రెండో వీకెండ్ తరువాతే వంద కోట్ల మార్క్ పడేలా ఉంది. ఎనిమిది లేదా తొమ్మిదో రోజుకి ఆ ఫీట్ చేరుతుందేమో చూడాలి. ఇప్పటికి అంటే ఆరు రోజుల్లో తండేల్ చిత్రానికి 86 కోట్ల గ్రాస్ అయితే వచ్చిందని ప్రకటించారు. నాగ చైతన్య తండేల్ చిత్రానికి ఆరు రోజుల్లో 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మామూలుగా అయితే అంతా కూడా వారం రోజుల్లోనే ఈ మూవీ వంద కోట్ల గ్రాస్‌ను రీచ్ అవుతుందని అనుకున్నారు. అసలు తండేల్ మూవీ నలభై కోట్ల షేర్ టార్గెట్‌తో బరిలోకి దిగిందని ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. ఆ లెక్కన చూసుకుంటే ఈ 86 కోట్లతో అన్ని చోట్లా బ్రేక్ ఈవెన్ అయినట్టే. కానీ బన్నీ వాస్ గానీ, నాగ చైతన్య కానీ ఈ మూవీ టార్గెట్ వంద కోట్లు అన్నట్టుగా చెబుతూనే వచ్చారు. ఈ మూవీ స్పీడ్ చూసి అంతా కూడా వారంలోనే వంద కోట్లు దాటుతుందని అనుకున్నారు.

వీక్ డేస్‌లో మరీ దారుణంగా పడిపోకుండా ఓ మోస్తరుగా తండేల్ నడించింది. నాలుగు, ఐదు రోజుల్లో ఓ మోస్తరుగా కలెక్షన్స్ వచ్చాయి. ఆరు రోజుల్లో ఈ మూవీకి 86 కోట్ల గ్రాస్ వచ్చింది. మొత్తంగా చూసుకుంటే ఇది పర్లేదు అని చెప్పుకోవచ్చు. అసలు టైర్ 2లో ఈ రేంజ్ కలెక్షన్లు ఇంత ఫాస్ట్‌గా ఏ హీరోకి కూడా రాలేదు. నాని హాయ్ నాన్న, సరిపోదా శనివారం వసూళ్లు కూడా ఈ రేంజ్‌లో రాలేదని ఫ్యాన్స్ కామెంట్లు చేసుకుంటూ ఉన్న సంగతి తెలిసిందే.

కానీ తండేల్ మీదున్న హైప్, వచ్చిన టాక్ వల్ల వారంలోనే వంద కోట్ల పోస్టర్ పడుతుందని అంతా అనుకున్నారు. కానీ వసూళ్లలో తండేల్ కాస్త స్లో అయింది. ఏడో రోజు కూడా మరీ రికార్డ్ స్థాయిలో వసూళ్లు రావడం లేదని సమాచారం. ఇక రేపటి నుంచి కొత్త చిత్రాలు బరిలోకి దిగుతున్నాయి. వాటి పోటీకి తండేల్ నిలబడితే.. వంద కోట్ల పోస్టర్ ఈజీగానే పడే ఛాన్స్ ఉంటుంది.

ఏడు రోజుల్లో ఈ మూవీ దాదాపు 95 కోట్ల గ్రాస్ అయితే రాబట్టే ఛాన్స్ ఉంది. ఇక రెండో వీకెండ్ అయ్యే సరికి వంద నుంచి 120 కోట్ల గ్రాస్ పడే ఛాన్స్ తండేల్‌కి ఉంది. ఆ తరువాత కొత్త చిత్రాల ఊపు కనిపిస్తే తండేల్ హవా కాస్త తగ్గుతుంది. లేదంటే మళ్లీ తండేల్ ఊపందుకునే అవకాశమే ఎక్కువ.



# ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని మూసేస్తే..

అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి ప్రస్తుతం అల్లు ఫ్యామిలీ కోడలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు తన భర్త పిల్లలతో కలిసి హ్యాపీ ఫ్యామిలీ లైఫ్ ని లీడ్ చేస్తోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే హీరోల భార్యామణులలో స్నేహా రెడ్డి ఒకరు. ఆమెకు ఇన్స్టాగ్రామ్ లో 9.3 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె తన పిల్లల అల్లరి వీడియోలు, బన్నీతో ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఓ స్టోరీ నెట్టింట వైరల్ గా మారింది.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. సోషల్ మీడియాలో అల్లు వారి కోడలికి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. అత్యధిక మంది ఫాలో అయ్యే స్టార్ హీరోల సతీమణులలో ఆమె ఒకరు. నెట్టింట ఆమెకు హీరోయిన్లతో సమానమైన క్రేజ్ ఉంది. ఇన్స్టాగ్రామ్ లో యాక్టీవ్ గా ఉండే స్నేహా రెడ్డి ఏ పోస్ట్ పెట్టినా కొన్ని నిమిషాల్లోనే వైరల్ అవుతూ ఉంటుంది. ఇప్పుడు లేటెస్టుగా ఆమె షేర్ చేసిన ఓ స్టోరీ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

"సోషల్ మీడియా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఒక దుకాణం మాదిరిగా మూసివేయబడితే ఎలా ఉంటుందో ఆలోచించండి. మనమందరం నిజ జీవితంలో ఒకరినొకరు కలుసుకోవచ్చు. మాట్లాడుకోవవచ్చు. మన కుటుంబాలతో కలిసి ఉండొచ్చు, బయటికి వెళ్లొచ్చు, చదువుకోవచ్చు, కళలు, సంగీతం నేర్చుకోవచ్చు" అంటూ అల్లు స్నేహా రెడ్డి తన ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది. మన జీవితాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతగా ఉందనేది ఆలోచించుకోమనే విధంగా ఉన్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

డిజిటల్ యుగంలో 'సోషల్ మీడియా' అనేది మనలో భాగం అయిపోయింది. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ అందరూ నిత్యం సోషల్ మీడియాతోనే గడుపుతున్నారు. ప్రతి ఒక్కరూ ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్ ఎక్స్, స్నాప్ చాట్ వంటి సోషల్ ఫ్లాట్ ఫామ్స్ వాడుతున్నారు. ఒకప్పుడు నేరుగా కలిసి మాట్లాడుకునేవారు, ఇప్పుడు మొబైల్ ఫోన్స్ లో చాటింగ్ ద్వారా పలకరించుకునే పరిస్థితి వచ్చింది. దీని కారణంగా మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. మానవ సంబంధాలు దెబ్బ తింటున్నాయి. అందుకే స్నేహా రెడ్డి చెప్పినట్లుగా సాయంత్రం 6 గంటలకు సోషల్ మీడియాని క్లోజ్ చేస్తే, ఎలాంటి ఆలోచనలు లేకుండా హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి గడపొచ్చని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అల్లు అర్జున్ మీద సోషల్ మీడియాలో నెగెటివిటీ పెరిగిపోయింది. ఏపీ ఎన్నికల తర్వాత మెగా అభిమానులు ఆయన్ను టార్గెట్ చేస్తూ, నిత్యం ఏదొక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారు. దీనికి తోడు గతేడాది బన్నీ జీవితంలో ఊహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. 'పుష్ప 2' బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచినా, ఆ సక్సెస్ ను మనస్ఫూర్తిగా సెలబ్రేట్ చేసుకోలేకపోయారు. సంధ్య థియేటర్లో తొక్కిసలాట జరగడం, ఒక మహిళ చనిపోవడం, బన్నీ మీద కేసు పెట్టి జైలుకు పంపించడం, బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఈ వివాదం రాజకీయ రంగు పులుముకోవడం.. ఇలా ఎన్నో పరిణామాలు జరిగాయి. వీటి కారణంగా అల్లు అర్జున్ డైలీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నడుస్తూనే ఉన్నారు. ఈ విషయాల్లో కొందరు బన్నీకి మద్దతుగా నిలిస్తే, మరికొందరు ఎప్పటిలాగే విమర్శలు చేసారు. అయితే ఇవన్నీ ఆలోచించకుండా అల్లు అర్జున్ సినిమాలపైనే ఫోకస్ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 'తల' ఫస్ట్ టికెట్ కొంటున్న నాగార్జున..



అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన లేటెస్ట్ మూవీ 'తల'. ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ చిత్రంతో హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్నాడు. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. పలువురు స్టార్స్ ఈ మూవీకి తమవంతు సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల తమిళ హీరో విజయ్ సేతుపతి ట్రైలర్ రిలీజ్ చేసి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ఇప్పుడు టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున కూడా ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగం అవుతున్నారు.

మరికొన్ని గంటల్లో 'తల' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తరుణంలో, బుక్ మై షోలో ఆన్ లైన్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. అయితే టికెట్ బుకింగ్ ఫ్లాట్ ఫామ్ లో కింగ్ అక్కినేని నాగార్జున ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఈ సినిమా మొదటి టికెట్ ను కొంటున్నారని మేకర్స్ తెలిపారు. స్పెషల్ మూమెంట్ కోసం వేచి చూడాలంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. నాగ్ హీరోగా నటించిన కొన్ని సినిమాలకు అమ్మ రాజశేఖర్ కొరియోగ్రాఫర్ గా వర్క్ చేశారు. అలానే నాగార్జున హోస్ట్ చేస్తున్న 'బిగ్ బాస్' తెలుగు సీజన్-4లో రాజశేఖర్ కంటెస్టెంట్ గా పాల్గొన్నారు. ఈ పరిచయంతోనే కింగ్ నాగ్ ఈ చిత్రానికి తనవంతు సపోర్ట్ చేస్తున్నారని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే, హైదరాబాద్ లో 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ రాజశేఖర్ ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయారు. దీంతో ఆయనకు ఏమైందో అని అక్కడున్న వారంతా ఖంగారు పడిపోయారు. టీం వెంటనే స్పందించి సహాయం చేయడంతో కొంత సేపటి తర్వాత ఆయన స్పృహలోకి వచ్చారు. కాసేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. అయితే ఈ సినిమా విషయంలో ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం వల్లనే కళ్ళు తిరిగి పడిపోయారని అమ్మ రాజశేఖర్ భార్య చెప్పారు. గత కొన్ని రోజులుగా నిద్రాహారాలు మాని రెస్ట్ లేకుండా వర్క్ చేస్తున్నారని, హైబీపీ కూడా ఉండటం తో ఇలా జరిగిందని తెలిపారు. ఇక 'తల' మూవీ ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లో అమ్మ రాజశేఖర్ భావోద్వేగానికి గురయ్యారు. స్టేజ్ మీద మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది సాధారణ సినిమా కాదని, చాలా ఛాలెంజింగ్ తీసుకొని చేసానని అన్నారు. మూడు నాలుగు నెలలుగా చాలా స్ట్రెస్ లో ఉన్నానని.. అయినా ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నానన్నారు. లైఫ్ లో ఎన్నో స్ట్రగుల్స్ చూశాను. అమ్మ రాజశేఖర్ కు ఏమైందని అనుకున్న వారందరికీ ఈ సినిమా సమాధానం చెబుతుంది. నన్ను సపోర్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ కి థ్యాంక్స్. నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా సపోర్ట్ చేయండి. నిర్మాత శ్రీనివాస్ గౌడ్‌కి రుణపడి ఉంటాను అంటూ అమ్మ రాజశేఖర్ ఎమోషనల్ అయ్యారు.

# కోబలి సక్సెస్‌పై రవి ప్రకాష్



రవి ప్రకాష్, రాకీ సింగ్ తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఫిబ్రవరి మొదటి వారంలో హాట్ స్టార్‌లోకి వచ్చింది. క్యాస్టింగ్ లేకపోయినా స్ట్రాంగ్ కంటెంట్ ఉంటే ఓటీటీలో సినిమాలు గానీ, వెబ్ సిరీస్‌లు గానీ ఆడేస్తుంటాయి. జనాలు వాటిని ఎగబడి చూసేస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా హాట్ స్టార్‌లో కోబలి అనే సిరీస్ వచ్చింది. 'నింబస్ ఫిలిమ్స్', 'యు1 ప్రొడక్షన్స్', 'టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్'లపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ 'కోబలి' సిరీస్‌ను నిర్మించారు. ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్లో రూపొందిన ఈ సిరీస్లో రవి ప్రకాష్, రాకీ సింగ్, వెంకట్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 4 నుంచి హాట్ స్టార్‌లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. దీంతో సిరీస్ సక్సెస్ మీట్‌లో యూనిట్ సందడి చేసింది. ఈ క్రమంలో రవి ప్రకాష్ మాట్లాడుతూ.. తాను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్ళు అయ్యిందని అన్నాడు. కొత్తగా ఏదో ఒకటి చేయాలి అనే నమ్మకంతో 'కోబలి' మొదలుపెట్టానని తెలిపాడు. ఒక కాఫీ షాప్లో ఈ కథ విన్నానని, కథ అయితే బాగానే నచ్చింది కానీ ఇది ముందుకు వెళుతుంది అనే నమ్మకం అప్పుడు తనకు లేదని అన్నాడు. నిర్మాత జ్యోతి మాట్లాడుతూ.. మాకు సహకరించిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి థాంక్స్ అని చెప్పింది. కోబలి మేం ఊహించిన దానికంటే పెద్ద ఎత్తున సక్సెస్ అయిందని మరో నిర్మాత రాజశేఖర్ రెడ్డి అన్నాడు. ఇంకో నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గతంలో 'తికమకతాండ' సినిమా తీశాను. ఇప్పుడు 'కోబలి' తో ప్రేక్షకుల ముందుకు వచ్చానని తెలిపాడు. ఈ కోబలి ఈ రేంజ్‌లో సక్సెస్ అవ్వడంతో త్వరలోనే సెకండ్ పార్ట్‌తో అందరి ముందుకు వస్తామని చెప్పుకొచ్చాడు.

# చెప్పుడు మాటల వల్లే ఇలా..

"నేను రాజ్ 15 ఏళ్ల పాటు ఎలాంటి గొడవలు లేకుండా చాలా హ్యాపీగా ఉన్నాం. కానీ ఎప్పుడైతే మా జీవితాల్లోకి మస్తాన్ సాయి వచ్చాడో అప్పటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయి. ఒక పార్టీలో నా ప్రైవేట్ వీడియోని రికార్డ్ చేసి నన్ను మస్తాన్ బ్లాక్ మెయిల్ చేశాడు. తర్వాత ఆ వీడియోని రాజ్ తరుణ్‌కి పంపి మా మధ్య గొడవలు వచ్చేలా చేశాడు. ఆ వీడియోని ఎలాగైనా డిలీట్ చేయాలని మస్తాన్ సాయిని ఎంతో ప్రాధేయపడ్డా. కానీ నాలానే ఎంతోమంది అమ్మాయిల వీడియోలని మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని తెలుసుకున్నా. అందుకే మస్తాన్ సాయి చేసే పనులు అందరికీ తెలియాలనే పోలీసులకి ఫిర్యాదు చేశా. నాపైన ఇప్పటికీ మూడు సార్లు మస్తాన్ సాయి హత్యాయత్నం చేశాడు. మస్తాన్‌తో ఇబ్బందుల గురించి రాజ్ తరుణ్‌కి మొదటి నుంచి చెప్తూనే ఉన్నాను." అంటూ లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది.

ఇక మీపైన కూడా డ్రగ్స్ కేసు ఉంది కదా.. మీరు ఎప్పుడైనా డ్రగ్స్ తీసుకున్నారా అనే ప్రశ్నకి లావణ్య సమాధానం ఇచ్చింది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,